# అభివృద్ధి పనులు సత్వరం పూర్తి చేయాలి

## ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



అన్నపూర్ణకాలనీలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్, నేతలు

ఉప్పల్, డిసెంబర్ 30 : అభివృద్ధి పనులు సత్వరం పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అధికారులకు సూచించారు. పెండింగ్ పనులు పూర్తి చేయాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అన్నారు. శనివారం నాచారం డివిజన్‌లోని అన్నపూర్ణకాలనీలో కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్‌తో కలిసి ఆయన పర్యటించారు. ఈమేరకు కాలనీవాసులు రోడ్డు పెండింగ్ పనుల విషయం ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే ఆయన.. అధికారులకు ఫోన్ చేసి వివరాలు తెలుసుకున్నారు. కాంట్రాక్టర్ పనులు చేయడంలేదని అధికారులు తెలుపగా.. సంబంధిత కాంట్రాక్టర్‌తో మాట్లాడి పనులు పూర్తిచేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. కాలనీల్లో సమస్యలు లేకుండా చూస్తామని, ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటామని ఎమ్మెల్యే తెలియజేశారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని, ప్రజల కోసం నిరంతరం శ్రమిస్తామన్నారు. సమస్యలను నేరుగా తన దృష్టికి తీసుకురావచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో నేతలు సాయిజెన్ శేఖర్, భూపాల్ రెడ్డి, మల్లేష్‌యాదవ్, విఠల్ యాదవ్, అంజి, దేవులపల్లి యాదగిరి, అశు, అర్జున్, శివ, గుండు రమేశ్, ప్రీతిరెడ్డి పాల్గొన్నారు.

### 'అభయ హస్తం'ను సద్వినియోగం చేసుకోండి

మల్లాపూర్, డిసెంబర్ 30 : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అభయ హస్తం పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. శనివారం మల్లాపూర్‌లో ఏర్పాటు చేసిన అభయ హస్తం కేంద్రంలో స్థానిక కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి, సర్కిల్ డీఈ రూపలతో కలిసి ఎమ్మెల్యే అర్హులైన లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గ పరిధిలో కాలనీలవారీగా కేంద్రాలను ఏర్పాటు చేశామని, లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. వార్డు అధికారి రాజుగౌడ్, వెంకటేశ్, ఊర్మిల, నవీన్, రాజు, నాయకులు పాల్గొన్నారు.

# 4,42,136 కేసులు పరిష్కారం

## జాతీయ లోక్ అదాలత్‌కు విశేష స్పందన..



జాతీయ లోక్ అదాలత్‌లో మాట్లాడుతున్న జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి బీఆర్ మధుసూదన్‌రావు, చిత్రంలో రాచకొండ సీపీ సుధీర్‌బాబు, డీసీపీ జానకి, డిప్యూటీ జిల్లా కలెక్టర్ చంద్రావతి, తదితరులు

చర్లపల్లి, డిసెంబర్ 30 : జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, తెలంగాణ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌కు విశేష స్పందన లభించింది. మొత్తం 4,42,136కేసులను పరిష్కరించారు. ఈ జాతీయ లోక్ అదాలత్‌ను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి బీఆర్ మధుసూదన్‌రావు ప్రారంభించారు. హైకోర్టు న్యాయమూర్తి, తెలంగాణ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ సామ్‌కోషి, కార్యదర్శి సభ్యులు గోవర్ధన్‌రెడ్డి పర్యవేక్షణలో నిర్వహించిన ఈ జాతీయ లోక్ అదాలత్‌లో జిల్లా వ్యాప్తంగా 20 బెంచీలలో 4,42,136 కేసులను పరిష్కరించారు. ఇందులో 40 సివిల్ కేసులు, 1,42,386 క్రిమినల్ కేసులు, 17 మోటార్ ప్రమాద కేసులు, గృహహింస కేసులు, చెక్ బౌన్స్ కేసులతో పాటు 2,99,695 ప్రీ లిటిగేషన్ కేసులను పరిష్కరించారు. ఈ సందర్భంగా మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి బీఆర్ మధుసూదన్‌రావు మాట్లాడుతూ.. కక్షిదారుల కేసుల సత్వర పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన జాతీయ లోక్ అదాలత్‌కు మంచి స్పందన వచ్చిందని, జిల్లా వ్యాప్తంగా 20 బెంచీలను ఏర్పాటు చేసి కేసులను పరిష్కరించామని తెలిపారు. లోక్ అదాలత్‌లో రూ.4,40,87,199 రూపాయలను పరిహారం కింద చెల్లించారని ఆయన తెలిపారు. జాతీయ లోక్ అదాలలో రాచకొండ కమిషనర్ సుధీర్‌బాబు, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ జానకీ, అడిషనల్ కమిషనర్ ఆఫ్ పోలీస్ క్రైమ్స్ అరవింద్‌బాబు, అడిషనల్ కమిషనర్ రవీందర్, అదనపు జిల్లా న్యాయమూర్తులు విక్రమ్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కిరణ్‌కుమార్, డిప్యూటీ జిల్లా కలెక్టర్ చంద్రావతి , జిల్లా న్యాయమూర్తులు, మల్కాజిగిరి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కోట రామచంద్రారెడ్డితో పాటు న్యాయవాదులు పాల్గొన్నారు.

## కాలనీల సమగ్రాభివృద్ధికి చర్యలు: ఎమ్మెల్యే

చర్లపల్లి, డిసెంబర్ 30 : ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని కాలనీల సమగ్రాభివృద్ధికి నిధులు కేటాయించి పనులు చేపడుతున్నామని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం చర్లపల్లి డివిజన్ పరిధిలోని వెంకట్‌రెడ్డినగర్, ఆఫీసర్స్ కాలనీల్లో చేపట్టనున్న భూగర్భ డ్రైనేజీ పనులను కార్పొరేటర్ బొంతు శ్రీదేవితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గ పరిధిలోని పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని, పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించే విధంగా పనులను పరిశీలించాలని సూచించారు. నియోజకవర్గ పరిధిలోని కాలనీల్లో నెలకొన్న సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు నిధులు కేటాయించి పనులను చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ స్వరూప, వర్క్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్, బీఆర్ఎస్ నాయకులు నాగిళ్ల బాల్‌రెడ్డి, నేమూరి మహేశ్‌గౌడ్, బొడిగె ప్రభుగౌడ్, జాండ్ల సత్తిరెడ్డి, కడియాల యాదగిరి, ఎంకిరాల నర్సింహా, నర్సింహగౌడ్, రెడ్డినాయక్, కోటిరెడ్డి, సోమయ్య, పెంటేశ్, శంకర్‌నాయక్, చక్రపాణి, అబ్బయ్యతో పాటు కాలనీవాసులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ కానుకల పంపిణీ

ఉప్పల్, డిసెంబర్ 30 : నాచారంలోని క్రీస్తు కింగ్‌డమ్ చర్చిలో శనివారం క్రిస్మస్ కానుకల పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్‌లు హాజరై క్రైస్తవులకు దుస్తులు అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. మైనార్టీల సంక్షేమానికి తమవంతు తోడ్పాటు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నేతలు, క్రైస్తవ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారెంటీలకు దరఖాస్తులు చేసుకోవాలి

ఉప్పల్, డిసెంబర్ 30 : ప్రభుత్వం అందించే ఆరు గ్యారెంటీలకు ప్రజలు దరఖాస్తు చేసుకోవాలని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి పరమేశ్వర్‌రెడ్డి అన్నారు. ఈమేరకు చిలుకానగర్ బొడ్రాయి ప్రాంతంలోని మహిళా భవన్‌లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన దరఖాస్తు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ..అర్హులైన ప్రతి ఒక్కరూ గ్యారెంటీలకు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చెన్‌రెడ్డి రఘుపతిరెడ్డి, వాకిటి ఆగంరెడ్డి, బొట్టు రాజు, రఘు, రాజేశ్, శ్రీరాములు పాల్గొన్నారు.

## క్రైస్తవుల సంక్షేమానికి కృషి

చర్లపల్లి, డిసెంబర్ 30 : నియోజకవర్గ పరిధిలోని క్రైస్తవుల సంక్షేమానికి కృషి చేయనున్నట్లు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. శనివారం చర్లపల్లి డివిజన్ పరిధిలోని కార్పొరేటర్ బొంతు శ్రీదేవి కార్యాలయంలో క్రైస్తవులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి, క్రిస్మస్ దుస్తుల పంపిణీ, క్రిస్మస్ విందు కోసం లక్ష రూపాయల చెక్కును పాస్టర్స్, క్రైస్తవులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో యునైటెడ్ క్రిస్టియన్స్ పాస్టర్స్ ఫెలోషిప్ ప్రతినిధులు గొల్లూరి చక్రపాణి, రాజు, జాన్ మణిక్యరావు, బాలస్వామి, బీఆర్ఎస్ నాయకులు నాగిళ్ల బాల్‌రెడ్డి, నేమూరి మహేశ్‌గౌడ్, బొడిగె ప్రభుగౌడ్, రాజేశ్వర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, శ్రీకాంత్ యాదవ్, కడియాల యాదగిరి, దాసరి కనకయ్య, సానెం రాజు గౌడ్‌తో పాటు పెద్ద సంఖ్యలో పాస్టర్స్, క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.

## క్యాలెండర్ల ఆవిష్కరణ

చర్లపల్లి, డిసెంబర్ 30 : నియోజకవర్గ పరిధిలోని కాలనీల సంక్షేమ సంఘాల భాగస్వామ్యంతో కాలనీలను మరింత అభివృద్ధి చేసేందుకు తగు చర్యలు తీసుకుంటామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. శనివారం చర్లపల్లి డివిజన్ పరిధిలోని ఇందిరానగర్ కాలనీ సంక్షేమ సంఘం, చక్రీపురం కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా రూపొందించిన క్యాలెండర్‌ను స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవితో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ కాలనీ సంఘాల ప్రతినిధులు మొగిలి రఘువరెడ్డి, సారా అనిల్, కట్కూరి బుచ్చిరెడ్డి, మల్లారెడ్డి, విజయ్‌కుమార్ రెడ్డి, నేమూరి మహేశ్‌గౌడ్, బాల్‌రెడ్డి, కొండారెడ్డి, సంతోష్‌గుప్తా, జగన్‌మోహన్‌రెడ్డి, మురళి, వెంకటేశ్‌గుప్తా, వేణుగోపాల్‌రెడ్డి, గంగిరెడ్డి, వెంకట్ రెడ్డి, లక్ష్మణ్‌గౌడ్, నజీర్, చంద్రారెడ్డి, శంకర్ నాయక్, మహిపాల్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రావు, రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

- **ఉప్పల్, డిసెంబర్ 30 :** చిలుకానగర్ స్వామి వివేకానంద యువక్‌సంఘ్ ఆధ్వర్యంలోని నూతన సంవత్సర క్యాలెండర్‌ను శనివారం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో ముక్కాల రామక్రిష్ణ, ఉమేశ్ సింగ్, కటకం సంజయ్, ఈరెల్లి రవీందర్‌రెడ్డి, మొట్టే రమేశ్, గుడి మధుసూదన్‌రెడ్డి, కొంపెల్లి రవీందర్, జెల్లి మోహన్, కొంపల్లి రాజ్‌కుమార్, బోయ రమేశ్ పాల్గొన్నారు.

## ప్రత్యేక అలంకరణలో స్వామివారు



ఆనంద్‌బాగ్ చౌరస్తాలోని శ్రీ లక్ష్మీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో స్వామివారు శనివారం ప్రత్యేక అలంకరణలో దర్శణమిచ్చారు. భక్తులు పెద్ద ఎత్తున హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. ప్రధాన అర్చకులు ముడుంబై వెంకట రమణా చార్యు లు, అర్చకులు తులసీ వెంకట రమణా చార్యులు , ఈవో రవీంద్రారెడ్డి, క్లర్క్ సంద్ర సుధాకర్ ఏర్పాట్లు చేశారు.

*– నేరేడ్‌మెట్, డిసెంబర్ 30*

## 8కిలోల గంజాయి స్వాధీనం.. ముగ్గురు అరెస్టు

నేరేడ్‌మెట్, డిసెంబర్ 30 : నగరంలో వేర్వేరు ప్రాంతాల్లో చేపట్టిన తనిఖీల్లో 8 కిలోల గంజాయిని మల్కాజిగిరి ఎక్సైజ్ పోలీసులు స్వాధీనం చేసుకుని, ముగ్గురిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఎక్సైజ్ అధికారి అరుణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. ఏపీ అండ్ ఈఎస్ ముకుంద రెడ్డి పర్యవేక్షణలో డీటీఎఫ్ మల్కాజిగిరి , ఎస్‌టీపీ హైదరాబాద్ బృందం శనివారం మల్కాజిగిరి ఆర్కేనగర్ రైల్వే బ్రిడ్జి వద్ద వాహనాలు తనిఖీలు చేపట్టారు. అదే సమయంలో వచ్చిన కారును తనిఖీ చేయగా అందులో 6కిలోల గంజాయి లభించగా..అందులో ఉన్న గణేశ్, ఉమేష్‌సింగ్‌లను అదుపులోకి తీసుకున్నారు. అలాగే.. అనుటెక్స్ సమీపంలో తనిఖీలు నిర్వహించగా ధూల్‌పేటకు చెందిన అనీష్ సింగ్ వద్ద 2కిలోల గంజాయి లభించింది. ఆ ముగ్గురి నుంచి గంజాయిని స్వాధీనం చేసుకుని.. వారిని రిమాండ్‌కు తరలించారు. ఈ తనిఖీల్లో ఎస్‌టీఎఫ్ ఇన్‌స్పెక్టర్ మోహన్‌బాబు, డీటీఎఫ్ ఇన్‌స్పెక్టర్ భరత్ భూషన్, ఎస్ఐలు పాల్గొన్నారు.

